
రాంనగర్‌లో హోలీ ఆడుతున్న చిన్నారులు


వైఎస్‌ఆర్ పార్కు వద్ద హోలీ వేడుకల్లో మునిగితేలుతున్న చిన్నారులు


హోలీ సంబరాల్లో పాల్గొన్న చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య


హోలీ పండుగా వేడుకల్లో పాల్గొన్న గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్

రంగ్.. తరంగ్..

ఎటు చూసినా రంగుల హోరు.. యువతీయువకుల కేరంతల జోరు.. పిల్లలు, పెద్దల సందడే సందడి.. ఆడుతూ, పాడుతూ ఒకరి మీద మరొకరు రంగులు చల్లుకున్నారు. ఆనందాలు పంచుకున్నారు. సోమవారం అంబర్‌పేట, ముషీరాబాద్ నియోజకవర్గాలలో ప్రజలు హోలీ వేడుకలను ఉత్సాహంగా, ఉల్లాసంగా జరుపుకున్నారు.

ముషీరాబాద్, అంబర్‌పేట్ జోన్ బృందం: రాష్ట్ర భజరంగ్‌సేన అధ్యక్షుడు ఎస్.ఆర్.లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో కాచిగూడలోని కార్యలయంలో హోలీ వేడుకలు నిర్వహించారు. గాంధీనగర్ డివిజన్‌లోని అశోక్‌నగర్, జవహర్‌నగర్ ప్రాంతాలలో హోలీ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుతున్నారు. ఆయా కార్యక్రమాల్లో గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, బీజేవైఎం మహంకాళి జిల్లా నగర్ అధ్యక్షుడు మద్దూరి శివాజీ, యువమోర్చా నేతలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గుర్రం శంకర్, గుర్రం చంద్రకళ, గుర్రం గణేష్, బాలు మిశ్రా, ఎల్లారి భాస్కర్‌రెడ్డి, కంది శ్రీనివాస్, నాగభూషణం, మీనా, గనేష్, దినేష్, మహేష్, నందు తదితరులు పాల్గొన్నారు. నగర కేంద్ర గ్రంథాలయంలో జరిగిన హోలీ వేడుకల్లో నిరుద్యోగ నాయకులు సలీమ్, మల్లేష్, సురేష్, రాజేష్‌లు పాల్గొన్నారు. నగరంలో ప్రతిష్టాత్మకమైన సుందరయ్య పార్కులో వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు, చిన్నపిల్లలు, వాకర్స్ పెద్ద ఎత్తున హోలీ ఆడుతూ స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్.వివేక్, ఎ.కిషన్‌రావు, మాజీ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, నాగభూషణం, సంపత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, స్కైల్యాబ్‌బాబు, రంగయ్య, సాగర్ తదితరులు పాల్గొన్నారు. అంబర్‌పేట్‌లో జరిగిన కార్యక్రమంలో సూర్య శుక్లా, ఎర్రం శ్రీనివాస్, మనోజ్, అభినయ్ తివారి, రాజశేఖర్, ప్రాచి జైన్, వీరేందర్ అశ్విన్, నరేష్, రాజరామ్ తదితరులు పాల్గొన్నారు. కాచిగూడ చెప్పల్‌బజార్‌లో జరిగిన హోలీ వేడుకల్లో కార్పొరేటర్ కన్నె ఉమారమేష్ యాదవ్ పాల్గొన్నారు.


హోలీ వేడుకల్లో చిన్నారి


గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్యగౌడ్ చిన్నారులతో...


హోలీ వేడుకల్లో తెలంగాణ జన సమితి అధ్యక్షులు కోదండరామ్ తదితరులు


హోలీ వేడుకల్లో లక్ష్మణ్ రావు తదితరులు


హోలీ వేడుకల్లో కార్పొరేటర్ కన్నె ఉమారమేష్ యాదవ్


పటేల్‌నగర్‌లో చిన్నారుల కేరింతలు


సుందరయ్య పార్కులో హోలీ ఆడుతున్న మహిళలు


సుందరయ్య పార్కులో వాకర్స్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు నిర్వహిస్తున్న దృశ్యం


ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే సతీమణి కాలేరు పద్మా, కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి


బాగ్‌అంబర్‌పేట్‌లో బీజేపీ నేతల హోలీ సంబరాలు


హోలీ వేడుకల్లో పాల్గొన్న బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు నగేష్‌ముదిరాజ్


వేడుకల్లో సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు గుర్రం శంకర్, అపార్ట్‌మెంట్ వాసులు


రాంనగర్‌లో జరిగిన హోలీ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ కె.రవిచారి


నగర కేంద్రగ్రంథాలయంలో నిరుద్యోగ నాయకులు సలీమ్, మల్లేష్, సురేష్, రాజేష్‌లు

వైభవంగా అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు


అన్నదాన కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

అంబర్‌పేట: అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి. సోమవారం బాగ్‌అంబర్‌పేటలోని అయ్యప్ప స్వామి ఆలయంలో పడిపూజ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్‌రావు హాజరయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులుకు కేంద్రమంత్రి అన్నదానం చేశారు.

బీసీ రాజ్యాధికార సమితి కోఆర్డినేటర్‌గా వెంకటరమణ

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: బీసీ రాజ్యాధికార సమితి కోఆర్డినేటర్‌గా డాక్టర్ బీమానతుల వెంకటరమణ నియమితులయ్యారు. ఈ మేరకు రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు దాసు సురేష్ నియామకపత్రాన్ని అందజేశారు. వెంకటరమణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన దాసు సురేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీలను చైతన్యం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.


నియామకపత్రాన్ని అందుకుంటున్న వెంకటరమణ

జేఎన్‌యూ ఎన్నికల్లో వామపక్ష అభ్యర్థుల విజయంపై ఏఐవైఎఫ్ హర్షం

హిమాయత్‌నగర్: జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ విద్యార్థి సంఘం (జేఎన్‌యుఎస్‌యూ) ఎన్నికల్లో బీజేపీ విద్యార్థి సంఘం ఏబీవీపీపై వామపక్ష అభ్యర్థుల విజయం పట్ల ఏఐవైఎఫ్ హర్షం వ్యక్తం చేసింది. రానున్న ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి కూడా ఇవే ఫలితాలు రావడం ఖాయమని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కె.ధర్మేంద్ర సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జేఎన్‌యుఎస్‌యూ ఎన్నికల్లో వామపక్ష అభ్యర్థులు విజయం సాధించడం ప్రజాస్వామ్య పరిరక్షణకు దిక్సూచి అని వారు కొనియాడారు. యునైటెడ్ లెఫ్ట్ కూటమితో ఎన్నికలు జరిగాయని, ఈ ఎన్నికల్లో ప్రత్యర్థి ఏబీవీపీ ప్రధాని నరేంద్రమోదీ విధానాలతో ప్రచారం నిర్వహించారని, మోదీ నిరంకుశ విధానాలు దేశానికి ప్రమాదకరంగా మారి దేశాన్నే నాశనం చేస్తున్నాయని భావించిన జేఎన్‌యూ విద్యార్థులు ఏబీవీపీను ఓట్ల ద్వారా తిరస్కరించారని వారు అన్నారు. జేఎన్‌యూలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా లెఫ్ట్ అభ్యర్థి ధనంజయ్, ఉపాధ్యక్షుడిగా వామపక్ష అభ్యర్థి అవిజిత్ ఘోష్, ప్రధాన కార్యదర్శిగా లెఫ్ట్ మద్దతిచ్చిన బీఏపీఎస్ఏ అభ్యర్థి స్వాతి, సంయుక్త కార్యదర్శిగా లెఫ్ట్ అభ్యర్థి మహమ్మద్ సాజిద్ ఎన్నికయ్యారన్నారు. ఈసారి ఎన్నికల్లో మొత్తం ఏడున్నర వేల మందికిపైగా విద్యార్థులు ఓటేశారన్నారు.

నిబంధనలు పాటించని వాహనదారులపై కొరడా

బంజారాహిల్స్: ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి తిరుగుతున్న వాహనాలపై బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీసులు జరిమానాలు విధించారు. సోమవారం బంజారాహిల్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సాయిప్రకాష్‌గౌడ్ ఆదేశాల మేరకు ఎస్‌ఐలు వేర్వేరుచోట్ల వాహనాల తనిఖీలు చేపట్టి నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించి కౌన్సెలింగ్ నిర్వహించారు. త్రిపుల్ రైడింగ్, రాంగ్‌రూట్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 15 మందికి ఎస్‌ఐలు కౌన్సెలింగ్ నిర్వహించారు. త్రిపుల్ రైటింగ్ వల్ల ప్రమాదాలు పొంచి ఉంటాయని, బైక్‌పై కూర్చొన్న ముగ్గురికీ ప్రమాదమని, దీని వల్ల చుట్టుపక్కల వారికి కూడా ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడతాయని వారు తెలిపారు. త్రిపుల్ రైడింగ్ చేస్తే రూ. 1200 జరిమానా విధిస్తున్నట్లుగా, పట్టుబడ్డ వాహనదారులతో ప్లకార్డులు పట్టించి వారిలో అవగాహన కల్పించారు.

నేడు ఎమ్మార్పీఎస్ సమావేశం

పద్మారావునగర్: సికింద్రాబాద్ బోయిగూడ ముదిరాజ్ భవన్‌లో ఈ నెల 26(నేడు) సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశం జరగనుంది. సాయంత్రం 5 గంటలకు జరిగే సమావేశంలో ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ హాజరవుతున్నట్లు టీపీ నర్సింహా, డప్పు మల్లికార్జున్ ఓ ప్రకటనలో తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మార్పీఎస్ అనుసరించాల్సిన వ్యూహంపై మంద కృష్ణమాదిగ దిశానిర్దేశం చేస్తారన్నారు.

రాజశేఖర్‌కు డాక్టరేట్

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ భౌతికశాస్త్రం విభాగంలో రాజశేఖర్ పీహెచ్‌డీ డాక్టరేట్ డిగ్రీ పట్టా అందుకున్నారు. ఓయూ పరిధిలోని సైఫాబాద్ పీజీ కాలేజీ ప్రిన్సిపల్ ప్రొ.లక్ష్మణ్ నాయక్ పర్యవేక్షణలో ఇన్వెస్టిగేషన్ ఆఫ్ స్ట్రక్చరల్, మ్యాగ్నెటిక్ అండ్ ఎలక్ట్రికల్ ప్రాపర్టీస్ ఆఫ్ రేర్ ఎర్త్ డోప్డ్‌హెజీఇఠ ఫెరైట్స్ అనే అంశం పై పరిశోధనకు డాక్టరేట్ లభించింది. హుజూరాబాద్‌లోని కిట్స్ కాలేజీలో అధ్యాపకులుగా పని చేస్తున్న రాజశేఖర్‌ను పలువురు అభినందనలు తెలిపారు.

ముగ్గువేసి..చెత్త వేయకుండా చేసి!



లాలాపేట: కాలనీ, బస్తీలు, బహిరంగ ప్రదేశాలు, రోడ్లపై చెత్త వేయరాదంటూ జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో గత కొన్ని రోజుల నుంచి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. సోమవారం తార్నాక డివిజన్ శాంతినగర్, లాలాపేట ప్రాంతాల్లోని గార్బేజ్ వల్లరేబుల్ పాయింట్(జీవీపీ)ల వద్ద స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో చెత్త వేసి ప్రాంతాలని శుభ్రం చేసి ముగ్గులు వేశారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయవద్దని స్థానికులకు అవగాహన కల్పించారు. రానున్న రోజుల్లో చెత్త వేసే ప్రాంతాలు లేకుండా చేయాలనే లక్ష్యంగా జీహెచ్‌ఎంసీ ముందుకెళ్తుందని ప్రజలందరూ సహకరించాలన్నారు.

మైనార్టీ కోటాలో అవకాశం కల్పించండి

మహిళా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు డాక్టర్ అస్మతున్నీసా

బంజారాహిల్స్: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీని కాంగ్రెస్ పార్టీ నగర సీనియర్ నాయకురాలు డాక్టర్ అస్మతున్నీసా కలిశారు. గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నానని, అంకితభావంతో పార్టీ కోసమే పనిచేస్తున్నానని, ఇప్పటివరకు ఏ పార్టీలోకి జంప్ కాలేదని ఆమె తెలియజేశారు. తన బయోడేటాను కూడా ఇచ్చిన అనంతరం మైనార్టీ కోటలో తనకు పదవులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న వారికి, పార్టీలో ఏళ్ల తరబడి కొనసాగుతున్న వారికి పదవులు ఇవ్వడం ద్వారా కార్యకర్తలకు మంచి సందేశం ఇచ్చినట్లవుతుందని ఆమె గుర్తుచేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పటి నుంచి తాను పార్టీలో ఉన్నానని, మహిళా వైస్‌చైర్మన్‌గా కూడా పనిచేశానని, తనకు గాంధీభవన్‌లో ప్రత్యేకంగా సీటు కూడా ఉండేదని అప్పటి విషయాలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. తాను ఒకవైపు పేద విద్యార్థులకు చదువులు ఇస్తూ ఇంకోవైపు సేవా కార్యక్రమాల్లో కూడా ఉన్నానని, ప్రతి ఎన్నికలోనూ కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా దీపాదాస్ మున్షీ సానుకూలంగా స్పందిస్తూ పార్టీలో మంచి భవిష్యత్తు కల్పిస్తామని హామీ ఇచ్చారు.



మార్చిలోనే మాడిపోతున్నాయ్



మార్చి నెలలోనే ఓయూలో పచ్చదనం మాడిపోతుంది. నిరులేక, సిబ్బంది కొరత కారణంగా క్యాంపస్‌లోని ల్యాండ్‌స్కేప్ గార్డెన్‌లోని పచ్చిక మైదానం, చెట్లు ఎండిపోతున్నాయి. ఏప్రిల్, మే నెలలు రాక ముందే పచ్చదనం కనుమరుగువుతోంది. అధికారులు స్పందించి గార్డెన్‌లోని చెట్టు, మొక్కలు, పచ్చిక మైదానాలకు నీరు పెట్టి పచ్చదనం వెల్లివిరిసేలా చర్యలు చేపట్టాలని విద్యార్థులు కోరుతున్నారు. -ఉస్మానియా యూనివర్సిటీ

బ్రాహ్మణ సమాజాన్ని ప్రభుత్వం బలోపేతం చేయాలి

లిబర్టీ: ఆర్థికంగా, రాజకీయంగా వెనుబడి అత్యంత దయనీయ జీవితాలు వెళ్లదిస్తున్న బ్రాహ్మణ సమాజాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అఖిల భారత బ్రాహ్మణ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులు ఉమాశంకర్, భారతీయ ధార్మిక సేవా సమితి జాతీయ అధ్యక్షులు కె.వి.ఎస్.శర్మ కోరారు. పేరుకు మాత్రమే ఉన్నత వర్గాలైన బ్రాహ్మణులు ఆర్థికంగా చితికిపోయే దయనీ జీవితాలు వెళ్లదీస్తున్నారన్నారు. జీవన స్థితిగతుల్లో ప్రమాణాల్లో ఏమాత్రం మార్పు లేదన్నారు. భారతీయ ధార్మిక సేవా సమితి కార్యాలయంలో వారు మాట్లాడుతూ... పౌరోహిత్యం, అర్చకత్వం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని ఏ ప్రభుత్వం వచ్చినాక తమకు పాలకుల నుంచి సరైన సహాయం అందడం లేదని వారు ఆవేధన వ్యక్తం చేశారు. బ్రాహ్మణులకు ఆర్థికంగా ప్రభుత్వం చేయూతని ఇవ్వాలని సంక్షేమ పథకాల మనలో ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అర్చకులకు వేతనాలు పెంచాలని సూచించారు. పేదరికంలో ఉన్న అన్ని వర్గాలలో సమానంగా ఆర్థిక పురుగతి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

బంజారాహిల్స్: ఎన్నికలు సమీపిస్తున్న వేళ నగదు, మద్యం, ఆభరణాలు, ఇతర బహుమతుల రవాణాను అడ్డుకునేందుకు పోలీసులు ఎక్కడికక్కడ తనిఖీలు చేపడుతున్నారు. సోమవారం వెస్ట్‌జోన్ పరిధిలో సాయంత్రం 3 నుంచి రాత్రి 8 గంటల వరకు 5 గంటల పాటు 93 చోట్ల ఒకవైపు లా అండ్ ఆర్డర్ పోలీసులు, ఇంకోవైపు ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిస్టిక్ సర్వైలెన్స్ టీమ్‌లు ముమ్మరంగా తనిఖీలు చేపట్టాయి. చెక్‌పోస్టుల్లో ప్రతి వాహనాన్నీ తనిఖీ చేశారు. సెలవు దినం కావడంతో నగదు అక్రమ రవాణా జరిగే అవకాశం ఉందని సమాచారం రావడంతో పోలీసు బృందాలు ఎక్కడికక్కడ తనిఖీల్లో పాల్గొన్నాయి. ప్రతి వాహనాన్నీ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానిత వాహనాల్లో బ్యాగ్‌లను, సీట్ల కింద తనిఖీలు చేపట్టిన పోలీసులు గంటల తరబడి వాహన తనిఖీలు జరిపారు.

నేడు ఇఫ్తార్

- హాజరుకానున్న హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ
- కాంగ్రెస్‌లో చేరిన తర్వాత తొలి కార్యక్రమం ఏర్పాటు చేసిన దానం

బంజారాహిల్స్: ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వారం రోజుల క్రితం అధికార కాంగ్రెస్ పార్టీలో చేరి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. అప్పటి నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా వందలాదిగా ఆయన అభిమానులతో పాటు బీఆర్‌ఎస్ పార్టీ నేతలు, ఆయన అనుచరులు అలకబూనారు. తమతో ఒక్క మాట కూడా చెప్పకుండా తమ అభిమాన నేత పార్టీ మారడాన్ని నేతలు, కార్యకర్తలు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సైతం నాలుగు రోజుల క్రితం దానం నాగేందర్‌ను సికింద్రాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటి నుంచి దానం నాగేందర్ కార్యకర్తలతో, నేతలతో ఒక్క సమావేశం కూడా ఏర్పాటు చేసింది లేదు. తాజాగా ఆయన కార్యాలయం నుంచి మంగళవారం బంజారాహిల్స్‌లోని లేక్‌వ్యూ బంజారా ఫంక్షన్ హాల్‌లో మైనార్టీల కోసం పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమంపై సర్వత్రా ఇప్పుడు నియోజకవర్గ వ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. అదే విధంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ రానున్నారని దానం నాగేందర్ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

సబ్ కమిటీ నివేదిక త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవాలి

లాలాపేట: జీఓ 317 బాధిత ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటైన సబ్ కమిటీ నివేదికను తొందరగా ఇచ్చి న్యాయం చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం సంఘం నాయకులు విజయ్‌కుమార్, దత్తాత్రి, నాగేశ్వర్‌రావు ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు.

'బీసీల సమస్యల పరిష్కారంలో బీజేపీ విఫలం'

లిబర్టీ: సామాజిక, ఆర్థిక సమానత్వానికి దూరంగా ఉంటూ దయనీయ జీవితాలు వెళ్లదీస్తున్న బీసీలు సంఘటిత శక్తిని చాటాలని బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు దుంద్రు కుమారస్వామి కోరారు. విడిపోతే పడిపోతం ఐక్యంగా ఉంటే రాజ్యాధికారం సాధిస్తామనే సూత్రాన్ని బీసీలు విస్మరించకూడదని ఆయన హితవు పలికారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీసీలు రాజ్యాధికారానికి చేరువలో ఉన్నారని వచ్చే ఎన్నికల్లో బీసీల రాజ్యాం తథ్యమని స్పష్టం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దాదాపు పదేళ్ల కాలంలో బీసీలకు చేసింది ఏమీ లేదని ఒక్క సమస్తా పరిష్కరించలేదని విమర్శించారు. బీసీ కులగణణ చేయాలంటే చేయలేదని బీసీ మంతిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, బీసీల అభివృద్ధి కోసం బడ్జెట్ కేటాయించలేదని అన్నారు. బీసీలు కీలక ఘట్టంలో ఉన్నారని ఇప్పుడు తీసుకునే నిర్ణయం పైనే బీసీల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని ఒక్క అడుగు వెనక్కి వేసిన మళ్లి ఐదేళ్ల అణిచివేతకు గురి కావాల్సిందేనని కుమారస్వామి అన్నారు. ఆలోచించి బీసీలకు అధికారం రావాలంటే రానున్న రెండు నెలల సమయం కీలకమని మిషన్ 2024 లక్ష్యంగా బీసీల పోరాటం ఉంటుందని తాము వెనుకడికేవేసే ప్రసక్తే లేదని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తాడోపేడో తెల్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు.